ఐఐటీ ముంబై, కళాశాలల విద్య ఒప్పందం పొడిగింపు

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర కళాశాలల విద్య, ఐఐటీ ముంబై స్పోకెన్ ట్యుటోరియల్ ప్రాజెక్టు మధ్య ఉన్న అవగాహన ఒప్పందాన్ని మరో ఏడాది పొడిగించారు. గత మూడేండ్ల నుంచి కొనసాగిన ఒప్పందం ఈ ఏడాదితో ముగిసింది. ఈ నేపథ్యంలో శనివారం రాష్ట్ర సచివాలయంలోని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, కమిషనర్ ఆకాంక్ష సాయిని, ఐఐటీ ముంబై ట్యుటోరియల్ ప్రాజెక్టు నేషనల్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ఈ ఒప్పందం కుదిరింది. గత మూడేండ్ల నుంచి కొనసాగిన ఒప్పందం ప్రకారం డిగ్రీ కాలేజీలలో విద్యార్థులకు ఐటీ నైపుణ్యాలు, కంప్యూటర్ సంబంధిత సాంకేతిక అంశాలలో యానిమేషన్‌లో శిక్షణ ఇప్పించారు. 50 ప్రభుత్వ కళాశాలలో 50 వేల మందికిపైగా విద్యార్థులను శిక్షణ పూర్తిచేసుకోగా, వీరికి సర్టిఫికెట్లు కూడా ప్రదానం చేశారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఐఐటీ ముంబై స్పోకెన్ ట్యుటోరియల్ ప్రాజెక్టు నేషనల్ కోఆర్డినేటర్ జీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కవితను ప్రశ్నించేందుకు ఏ నిబంధన కింద దరఖాస్తు చేశారు?

- సీబీఐని ప్రశ్నించిన కోర్టు
- 10న తదుపరి విచారణ

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సీబీఐ ప్రశ్నించే అంశంపై ఈ నెల 10న ప్రత్యేక కోర్టులో విచారణ జరగనున్నది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను సీబీఐ ప్రశ్నించేందుకు రౌస్ అవెన్యూ కోర్టు గత శుక్రవారం అనుమతించిన విషయం తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ కవిత తరఫు న్యాయవాది నితీశ్‌రాణా శనివారం రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కవితను ప్రశ్నించేందుకు కోర్టులో సీబీఐ దాఖలు చేసిన దరఖాస్తు తమకు అందించలేదని, అందుకే దీనిపై విచారణ చేపట్టాలని కవిత తరఫు న్యాయవాది కోరారు. దీనిపై ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరీ భవేజా స్పందిస్తూ.. కవితను ప్రశ్నించేందుకు ఏ నిబంధన ప్రకారం దరఖాస్తు చేశారో చెప్పాలని, ఈ విషయంలో కోర్టు సంతృప్తి చెందేలా సమాధానం ఇవ్వాలని సీబీఐకి స్పష్టం చేశారు. అనంతరం కౌంటర్ దాఖలుకు సమయం ఇవ్వాలని సీబీఐ కోరడంతో ఈ నెల 10 వరకు గడువు ఇచ్చిన న్యాయమూర్తి.. తదుపరి విచారణను ఈ నెల 10న చేపట్టనున్నట్టు ప్రకటించారు. కాగా, కవితను సీబీఐ విచారించడంపై స్టేటస్‌కో ఉత్తర్వులు ఇవ్వాలన్న ఆమె తరఫు న్యాయవాది అభ్యర్థనను రౌస్ అవెన్యూ కోర్టు తోసిపుచ్చింది. పిటిషన్‌పై వాదనలు విన్న తర్వాతే ఏ ఉత్తర్వులైనా ఇస్తామని తెలిపింది.

రైతు ఆత్మహత్య కేసులో సర్వేయర్ రిమాండ్

పరారీలో సీనియర్ అసిస్టెంట్

బచ్చన్నపేట, ఏప్రిల్ 6: జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పడమటి కేశ్వాపూర్‌కు చెందిన రైతు కొమ్మాటి రఘుపతి ఆత్మహత్యకు కారణమైన ఘటనలో సర్వేయర్ రవీందర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై సతీశ్ శనివారం తెలిపారు. రఘుపతికి చెందిన ఎకరా 20 గంటల భూమిని రికార్డుల్లో నమోదు చేయించాలని రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోకపోవడంతో మనస్తాపానికి గురైన రఘుపతి గత నెల 22న ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ కేసులో సర్వేయర్ రవీందర్‌ను రిమాండ్‌కు తరలించగా, మరో నిందితుడైన సీనియర్ అసిస్టెంట్ సుమన్ కోసం గాలిస్తున్నామని చెప్పారు.

గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

- దమ్ముంటే చర్చకు రావాలి
- రాహుల్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సవాల్

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందని ఈ గ్యారెంటీలపై దమ్ముంటే చర్చకు రావాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. శనివారం తుక్కుగూడ సభలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ మ్యానిఫెస్టోను తుక్కుగూడలోనే విడుదల చేశామని, అధికారంలోకి వచ్చాక మాట నిలబెట్టుకొన్నామంటూ రాహుల్ మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదని మండిపడ్డారు. రైతుల రుణమాఫీ, నిరుద్యోగ భృతికి దిక్కులేదని, డిక్లరేషన్ల అమలు ఊసేలేదని నిప్పులు చెరిగారు.

ఏసీబీ వలలో మాదాపూర్ ఎస్ఐ, రైటర్

- అరెస్టు చేయకుండా ఉండేందుకు 50 వేల లంచం డిమాండ్
- 30 వేలు తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన పోలీసులు

హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోని మాదాపూర్ పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్ఐ, రైటర్ ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటూ శనివారం ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం.. మాదాపూర్‌లోని సాయినగర్ తండాకు చెందిన ముడావత్ లక్ష్మణ్‌ను ఒక కేసులో అరెస్టు చేయకుండా ఉండేందుకు, లోక్ అదాలత్‌లో కేసులను సెటిల్ చేసేందుకు ఎస్ఐ రంజిత్‌కుమార్ రూ.50 వేల లంచం డిమాండ్ చేశాడు. బాధితుడు లక్ష్మణ్ విన్నపం మేరకు రూ.30 వేలకు ఎస్ఐ రంజిత్‌కుమార్ ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ విషయాన్ని బాధితుడు అవినీతి నిరోధకశాఖ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు శనివారం మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌పై మెరుపు దాడులు జరిపారు. ఈ దాడుల్లో బాధితుడి వద్ద నుంచి రూ.30 వేల లంచం తీసుకున్న రైటర్ విక్రమ్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని, లంచం సొమ్మును సీజ్ చేశారు. ఎస్ఐ రంజిత్‌కుమార్ ఆదేశాల మేరకే ఆ డబ్బు తీసుకున్నట్టు విక్రమ్ వెల్లడించడంతో లంచం డిమాండ్ చేసిన ఎస్ఐ రంజిత్‌కుమార్‌ను సైతం అదుపులోకి తీసుకున్నారు. వారిద్దరినీ అరెస్టు చేసి, నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు. ఈ మేరకు కేసును ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంజినీరింగ్‌కు మళ్లీ డిమాండ్

మారుతున్న ట్రెండ్..

- టీఎస్ ఎప్‌సెట్‌కు రికార్డు దరఖాస్తులు
- ఇప్పటికే 3.41 లక్షలు దాటిన అప్లికేషన్లు
- గత ఏడాదితో పోలిస్తే అదనంగా 21 వేలు

ఈ ఏడాది దరఖాస్తుల వివరాలిలా..

రాష్ట్రం	తెలంగాణ	ఏపీ	మొత్తం
ఇంజినీరింగ్	1,99,809	46,247	2,46,056
అగ్రికల్చర్, అండ్ ఫార్మసీ	83,486	11,699	95,185
రెండు	275	32	307
మొత్తం	2,83,570	57,978	3,41,548

గతంలో వచ్చిన దరఖాస్తు వివరాలు

సంవత్సరం	ఇంజినీరింగ్	అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ
2018	1,47,912	73,078
2019	1,42,210	74,989
2020	1,43,265	78,981
2021	1,64,963	86,641
2022	1,72,238	94,476
2023	2,05,351	1,15,32
2024	2,46,056	95,185

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): సాంకేతిక విద్య మళ్లీ పునర్వైభవం దిశగా అడుగులేస్తున్నదా? ఇంజినీరింగ్‌కు మళ్లీ డిమాండ్ పెరుగుతున్నదా? అంటే అవుననే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది టీఎస్ ఎప్‌సెట్‌కు భారీగా దరఖాస్తులు రావడమే ఇందుకు నిదర్శనం. ఇంటర్ తర్వాత డిగ్రీకి బదులుగా బీటెక్ వైపు ఆసక్తి చూపుతున్నారు. రెండేండ్ల నుంచి ఈ ట్రెండ్ పెరుగుతుండగా, ఈ ఏడాది డిమాండ్ మరింత పెరిగింది. ఈ ఏడాది టీఎస్ ఎప్‌సెట్‌కు రికార్డుస్థాయి దరఖాస్తులొచ్చాయి. శనివారం వరకు 3.41 లక్షల దరఖాస్తులు వచ్చాయి. నిరుడు 3.20 లక్షలు రాగా, ఈ ఏడాది ఇప్పటికే 21 వేల దరఖాస్తులు అదనంగా వచ్చాయి. ఎప్‌సెట్ దరఖాస్తుల గడువు శనివారంతో ముగిసింది. రూ.250 ఆలస్య రుసుముతో ఈ నెల 9, రూ.500తో 14 వరకు, రూ.2,500తో 19వరకు, రూ.5 వేల ఆలస్య రుసుముతో మే 1 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తంగా దరఖాస్తులు 3.60 లక్షలకు చేరే అవకాశం ఉన్నట్టు జేఎన్టీయూ అధికారులు అంచనా వేస్తున్నారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ దరఖాస్తులు నిరుడితో పోల్చితే కాస్త తగ్గాయి. దరఖాస్తులకు గడువు ఉండటంతో మున్ముందు పుంజుకొనే అవకాశముందని అధికారులు తెలిపారు.

ఇకపై రాసేది హైదరాబాద్‌లోనే..

ఎప్‌సెట్‌కు భారీగా దరఖాస్తులు రావడంతో కొత్తగా దరఖాస్తు చేసే వారికి పరీక్షాకేంద్రాలు కేటాయించలేని పరిస్థితి తలెత్తింది. కొత్తగా దరఖాస్తు చేసేవారు హైదరాబాద్‌లోనే పరీక్ష రాయాల్సి ఉంటుంది. సెంటర్ల సామర్థ్యం సరిపోక రాష్ట్రంలోని ఒక్క హైదరాబాద్ మినహా అన్ని జిల్లాలను అధికారులు బ్లాక్‌చేశారు. ఆదిలాబాద్, కోదాడ, నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం, పాల్వంచ, సుజాతనగర్, సత్తుపల్లి, జగిత్యాల, కరీంనగర్, హుజూరాబాద్, మంథని, సిద్దిపేట, మహబూబ్‌నగర్, నర్సాపూర్, సుల్తాన్‌పూర్, పటాన్‌చెరు, రుద్రారం, ఆర్మూర్, వరంగల్, హనుమకొండ, హసన్‌పర్తి, నర్సంపేట ప్రాంతాల నుంచి సెంటర్ల పరిమితికి మించి దరఖాస్తులు రావడంతో జేఎన్టీయూ అధికారులు వాటిని ఎగ్జామ్ సెంటర్లు కేటాయించే జాబితాలో బ్లాక్ చేశారు. దీంతో ఆయా ప్రాంతాలకు చెందిన విద్యార్థులిప్పుడు ఎప్‌సెట్‌కు దరఖాస్తు చేస్తే హైదరాబాద్‌కు వచ్చి రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఏపీ నుంచి భారీగా..

పక్కరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఇప్పుడు తెలంగాణ వైపు చూస్తున్నారు. ఇంటర్ పూర్తిచేసి, ఇంజినీరింగ్‌లో చేరాలనుకుంటున్నవారిలో అత్యధికులు తెలంగాణలోనే చదివేందుకు ఇష్టపడుతున్నారు. ఏపీ నుంచి తెలంగాణ ఎంసెట్‌కు దరఖాస్తు చేసుకుంటున్న విద్యార్థుల సంఖ్య ఏటా పెరుగుతున్నది. 2021లో వీరి సంఖ్య 51,848 మాత్రమే కాగా, 2022కు వచ్చేసరికి 53,931కు చేరగా, ఇక 2023లో 56,374కు చేరుకుంది. ఈ ఏడాది ఇప్పటి వరకు 57,978 మంది అభ్యర్థులు టీఎస్ ఎప్‌సెట్‌కు దరఖాస్తు చేశారు. మొత్తంగా దరఖాస్తుల సంఖ్య ఏటా పెరుగుతుండటం గమనార్హం.

కార్పొరేట్లకు దోచిపెట్టిన మోదీ

- మోదీ హయాంలో దేశం అధోగతిపాలు
- రైతులు, వ్యవసాయాన్ని విస్మరించారు
- కేంద్రంలో అధికారంలోకి వస్తే రుణమాఫీ
- జనజాతర సభలో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ
- బీజేపీని బొందపెట్టాలి: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): ప్రధాని మోదీ హయాంలో దేశం అథోగతి పాలైందని, వ్యవసాయరంగం కునారిల్లిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడిన మోదీ ప్రభుత్వం.. కార్పొరేట్ కంపెనీలకు మాత్రం దేశ సంపదను దోచిపెట్టిందని ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో శనివారం సాయంత్రం జరిగిన జనజాతర సభలో కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం పూరించింది. శుక్రవారం ఢిల్లీలో విడుదల చేసిన కాంగ్రెస్ జాతీయ మ్యానిఫెస్టోను తుక్కుగూడ సభలో రాహుల్ ప్రజల ముందు ఉంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము ఇక్కడ విడుదలచేసింది మ్యానిఫెస్టో కాదని, అది దేశ ప్రజల మనోగత పత్రమని అభివర్ణించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని, మరో 50 వేలు ఇవ్వబోతున్నట్టు చెప్పారు.

మహిళలకు లక్ష రూపాయలు

కాంగ్రెస్ కూటమి కేంద్రంలో అధికారంలోకి రాగానే 'నారీ న్యాయ్' పథకం కింద ప్రతి కుటుంబంలో ఓ మహిళకు లక్ష రూపాయల ఆర్థికసాయం చేస్తామని పేర్కొన్నారు. ప్రతి నిరుద్యోగికి ఏడాదిపాటు ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో శిక్షణ ఇవ్వడంతోపాటు లక్ష రూపాయల భృతి ఇస్తామన్నారు. 'రైతు న్యాయం' పథకం పేరిట రైతు రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. స్వామినాథన్ సిఫార్సులు అమలుచేసి పంటలకు మద్దతు ధర కల్పిస్తామన్నారు. దేశంలో 50 శాతం ఉన్న ఓబీసీలకు, 15 శాతం చొప్పున ఉన్న ఎస్సీ, మైనార్టీలు, 8 శాతం ఉన్న ఎస్టీలకు మోదీ సర్కార్‌లో సమన్యాయం లభించలేదని ధ్వజమెత్తారు. తాము కేంద్రంలో అధికారంలోకి రాగానే కులగణన చేపట్టి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి నిరాదరణకు గురైన వర్గాలకు చేయూతనిస్తామని హామీ ఇచ్చారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఐదు హామీల్లో ఒక్కో దాంట్లో వేర్వేరుగా మరో ఐదు హామీలు పొందుపరిచినట్టు తెలిపారు. మోదీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకొని బలవంతపు వసూళ్లకు పాల్పడిందని, చివరకు ఎన్నికల సంఘంలోనూ మోదీ తన ఏజెంట్లను పెట్టుకున్నారని ఆరోపించారు. ఎలక్టోరల్ బాండ్స్ అనేవి అతిపెద్ద కుంభకోణమని రాహుల్‌గాంధీ ఆరోపించారు.

'నమో' అంటే నమ్మితే మోసం: రేవంత్‌రెడ్డి

కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి తెలంగాణకు ఏమిచ్చిందని, సిగ్గులేకుండా ఓట్లు అడుగుతున్నదని పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఏడాదికి రెండుకోట్ల చొప్పున ఈ పదేండ్లలో ఇవ్వాల్సిన 20 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీశారు. రాష్ట్ర విభజన సందర్భంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఒక్క హామీనైనా మోదీ ప్రభుత్వం నెరవేర్చిందా? అని ప్రశ్నించారు. 'నమో' అంటే నమ్మితే మోసం అని నిరూపించుకున్నారని ధ్వజమెత్తారు.

నేను జానారెడ్డిని కాదు..

తాను జానారెడ్డిని కాదని, రేవంత్‌రెడ్డి నంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను తీవ్ర పదజాలంతో రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఇప్పటి వరకు మౌనంగా ఉన్నామని, ఇకపై ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టించిన గ్రామాల్లో తాము ఓట్లు అడుగుతామని, డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించిన గ్రామాల్లో మీరు ఓట్లు అడగాలని, ఎవరు గెలుస్తారో చూద్దామని సవాలు విసిరారు. రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాలు గెలిచి తీరుతామని ధీమా వ్యక్తంచేశారు. జనజాతరకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షత వహించగా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క తదితరులు ప్రసంగించారు.

ఫిరాయింపులు చేస్తూ చట్టానికి సవరణా?

తుక్కుగూడ వేదికగా నిర్వహించిన సభలో విడుదల చేసిన మ్యానిఫెస్టో అంతా ఉత్తదేనని, దానిపై కాంగ్రెస్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తేలిపోయింది. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి 'పాంచ్ న్యాయ్– పచ్చీస్ గ్యారెంటీ' పేరిట తుక్కుగూడ సభ వేదికగా కాంగ్రెస్ జాతీయ మ్యానిఫెస్టోను రాహుల్‌గాంధీ ప్రజల ముందు ఉంచారు. అందులో 13వ అంశంగా పార్టీ ఫిరాయింపుదారుల చట్టానికి సవరణ చేస్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇద్దరూ ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. వారిద్దరినీ సభావేదికపైనే పెట్టుకుని మ్యానిఫెస్టోలో ఈ విషయం పేర్కొనడంపై కాంగ్రెస్ చిత్తశుద్ధి ఏపాటిదో ఈ దెబ్బతో తేటతెల్లమైందని సోషల్ మీడియాలో నెటిజన్లు విమర్శిస్తున్నారు.

ఒక్క రైతూ ఆత్మహత్య చేసుకోలేదు

▶ మొదటిపేజీ తరువాయి...

ఉత్తమ్ ఈ వ్యాఖ్యలు చేసిన రోజే ఇద్దరు రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతానికి చెందిన మహేందర్ (35), మహబూబ్‌నగర్ జిల్లా మద్దిగట్లకు చెందిన కురువ శ్రీశైలం (30) ఆత్మహత్య చేసుకున్నారు. మొత్తంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రోజుకు సగటున ఇద్దరు రైతులు బలవన్మరణానికి పాల్పడ్డట్టు ఆరోపణలున్నాయి. కాగా, ఉత్తమ్ వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన రైతు సంఘాల నేతలే మంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యత గల పదవిలో ఉంటూ అబద్ధాలు చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. 'ఉత్తమ్‌గారూ.. రైతుల ఆత్మహత్యలపై అబద్ధాలు చెప్పకండి. మేం చేసిన సర్వేలో 64 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్టు తేలింది. ఈ చనిపోయిన రైతులంతా రైతులు కాదంటారా? రైతులపై అబద్ధాలు మానేయండి' అని మండిపడ్డారు. వాట్సాప్‌లో స్టేటస్ పెట్టుకొని, ఉత్తమ్ వ్యాఖ్యలతో పాటు ఆత్మహత్య చేసుకున్న రైతుల జాబితాను పోస్ట్ చేశారు.

ప్రభుత్వ చేతగానితనం వల్లే!

రైతులు తనువు చాలిస్తుంటే ప్రభుత్వం మాత్రం వాటిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఓవైపు కరువు, మరోవైపు ప్రభుత్వం నుంచి భరోసా దక్కకపోవటంతో అభద్రతాభావానికి లోనై తనువు చాలిస్తున్నారు. ఇప్పటికే కరువుతో పంటలు ఎండుతున్నాయి.. పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేకపోవడంతో అప్పులపాలవుతున్నారు. బతికి ఉంటే అప్పుల తిప్పలు తప్ప మరేం ఉండదని ఆందోళన చెంది రైతులు చావే శరణ్యమని అనుకుంటున్నారు. రైతుల ఆత్మహత్యలపై చలించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. ఇటీవల నల్లగొండ పర్యటనలో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వ, అసమర్థ పాలనే కారణమని దుయ్యబట్టారు. ఆ మరుసటి రోజే కేసీఆర్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల జాబితాను ప్రభుత్వానికి అందిస్తే, వారి కుటుంబాలను పరామర్శించి, వారిని సచివాలయానికి పిలిచి పరిహారం అందిస్తామని అన్నారు. సీఎం అడిగిన 4 గంటల్లోనే ఆత్మహత్య చేసుకున్న 209 మంది రైతుల జాబితాను ప్రభుత్వానికి బీఆర్ఎస్ పార్టీ అందించింది. ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు ఊరు, పేరు, ఎప్పుడు? ఏ కారణంతో చనిపోయారు? అన్న పూర్తి వివరాలతో జాబితాను అందించింది. తీరా జాబితా అందించాక సీఎం రేవంత్‌రెడ్డి మౌనం వహించారు. రైతుల ఆత్మహత్యలపై గానీ, జాబితాపైగానీ, పరిహారంపై గానీ ఒక్క మాట కూడా మాట్లాడకపోవటం గమనార్హం.

రైతులకు 3 వేల కోట్ల నష్టం!

సాగు నీటి కొరత కారణంగా ఇప్పటికే సుమారు 15 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయినట్టు అంచనాలు ఉన్నాయి. పంట నష్టాలు, చేసిన అప్పు, పెట్టుబడి తిరిగి రాకపోవటం తదితర కారణాలతో సుమారు రూ.3 వేల కోట్ల నష్టం వాటిల్లినట్టు తెలిసింది. రైతులు అప్పులపాలవుతున్నా, ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవటంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వం నుంచి ఏ మాత్రం సాయం అందినా రైతులు ఆత్మహత్యలు చేసుకునే వారు కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

18, 19న ఏవో పోస్టులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ) : అగ్రికల్చర్ ఆఫీసర్ (ఏవో) పోస్టుల భర్తీకి ఈ నెల 18, 19న సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నట్టు శనివారం టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ నవీన్ నికోలస్ తెలిపారు.

15, 16న ల్యాబ్ టెక్నిషియన్లకు..

హైదరాబాద్, ఏప్రిల్6 (నమస్తే తెలంగాణ): వైద్యారోగ్య శాఖ, వైద్య విధాన పరిషత్తు డైరెక్టర్‌లోని ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 2 పోస్టుల అభ్యర్థులకు ఈ నెల 15, 16న సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్సీ తెలిపింది.

అవిశ్వాసాలపై సింగిల్ జడ్జి తీర్పు సమర్థనీయమే

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు వ్యతిరేకంగా వచ్చిన అవిశ్వాస తీర్మానాలపై బల పరీక్ష కోసం రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు) సమావేశాలను నిర్వహించవచ్చంటూ హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాలను ద్విసభ్య ధర్మాసనం సమర్థించింది. ఈ అంశంపై మార్చి 12న సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సంగారెడ్డి జిల్లా జిన్నారం ఎంపీపీ అధ్యక్షుడు రవీందర్‌గౌడ్ దాఖలు చేసిన అప్పీల్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్ కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఎంపీపీ అధ్యక్ష, ఉపాధ్యక్షులకు ఆర్డీవోలు అవిశ్వాస నోటీసులు జారీ చేయడం చెల్లదని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. దీనిపై ప్రభుత్వం తరఫు న్యాయవాది స్పందిస్తూ.. జిల్లా కలెక్టర్ తర్వాత, ఆర్డీవో, సబ్‌కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్లు ఒకే క్యాటగిరీ కిందకు వస్తారని, అవిశ్వాసాలపై స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు నోటీసులు జారీచేసే అధికారం వారికి ఉంటుందని వివరించారు. దీంతో సింగిల్ జడ్జి తీర్పును సమర్థించిన ద్విసభ్య ధర్మాసనం.. రవీందర్‌గౌడ్ అప్పీల్‌ను కొట్టివేసింది.

ఎరువుల ధరల పెంపునకు అనుమతి

హైదరాబాద్, ఏప్రిల్ 6(నమస్తే తెలంగాణ): ఎరువుల ధరలను (ఎఎమ్మెస్పీ) పెంచుకునేందుకు కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ కంపెనీలకు వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది.

8 నుంచి కృష్ణా ట్రిబ్యునల్ విచారణ

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): తెలంగాణ, ఏపీ మధ్య కృష్ణా జలాల పంపిణీపై బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ఈ నెల 8 నుంచి ఢిల్లీలో విచారణ ప్రారంభించనున్నది. కృష్ణా జలాల్లో ఉమ్మడి ఏపీకి కేటాయించిన 1,005 టీఎంసీలతోపాటు, గోదావరి డైవర్షన్ ద్వారా వచ్చే 45 టీఎంసీలను తెలంగాణ, ఏపీ రాష్ర్టాల మధ్య పునఃపంపిణీ చేసేందుకు ఏపీ పునర్విభజన చట్టం–2014లోని సెక్షన్ 89 ప్రకారం కాకుండా అంతర్‌రాష్ట్ర జల వివాదాల చట్టం–1956లోని సెక్షన్ 3 ప్రకారం విచారణ జరిపి ప్రాజెక్టుల వారీగా నీటిని కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం గత అక్టోబర్‌లో నూతన మార్గదర్శకాలను జారీ చేసిన సంగతి తెలిసిందే.

'కాంగ్రెస్‌కు సింగిల్ డిజిట్'

హైదరాబాద్, ఏప్రిల్6 (నమస్తే తెలంగాణ): రిజర్వేషన్ల తేనెతుట్టెను కదుపుతున్న కాంగ్రెస్ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో సింగిల్ డిజిట్‌కు పరిమితం అవుతుందని ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

అతిత్వరలో బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | Cinépolis CCPL - మల్కాజ్‌గిరి | ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట | Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | Cinépolis సుధ - శాలిబండ | ASIAN సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR పివిఆర్ - మూసారంబాగ్ | మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | TIVOLI టివోలి - సికింద్రాబాద్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | సినీమార్ట్ - ఆర్.సి.పురం
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | షా కాంప్లెక్స్ - చింతల్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | AMR ఎఎంఆర్ - మౌలాలి | JP జెపి ఎ/సి - చందానగర్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ | మరియు మీ అభిమాన థియేటర్లలో
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి | GLOBAL CINEMAS LLP
INOX సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ | MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్

BLOCKBUSTER 2వ వారం

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.30,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.00,6.15,9.00 | విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లికార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00 | కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.00,1.30,4.00,6.30,9.00,11.30 | Cinépolis సుధ - శాలిబండ 11.05,1.30,1.55,4.45,7.35,10.25,11.00 | MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 10.00,4.00,10.00PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.05,1.05,4.45,7.30,10.30 | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.30,1.30,4.35,7.40,10.40 | ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.30,1.40,4.40,7.40,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,4.25,7.25,10.25 | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.50,1.50,4.50,7.50,10.50 | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40,1.30,4.30,7.55,10.35
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.15,1.15,4.25,7.40,10.40 | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.30,1.30,4.50,7.50,10.50 | ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.45,1.30,4.15,7.30,10.40
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.30,11.00,2.00,5.00,8.00,11.00 | INOX సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ 10.00,1.00,4.50,7.50,10.50 | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 1.45,4.45,7.30,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.15,1.15,4.25,7.40,10.40 | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.00,1.00,5.00,8.00,11.00 | ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.40,1.45,4.35,7.30,10.30
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.10,1.25,4.35,7.50,10.50 | మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.30,1.30,4.30,7.30,10.30 | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.35,1.30,4.40,7.25,10.15
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.15,1.15,4.25,7.40,10.40 | మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.30,1.30,4.30,7.30,10.30 | AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.55,1.40,4.10,7.55,10.45
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.00,1.35,4.35,7.50,10.50 | మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.30,1.30,4.30,7.30,10.30 | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.00,1.30,4.30,7.15,10.25
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.00,1.00,4.10,7.25,10.25 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.05,1.05,4.45,7.30,10.30 | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.15,2.00,4.45,7.30,10.30
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.00,1.00,4.10,7.25,10.25 | లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.05,1.05,4.45,7.30,10.30 | TIVOLI టివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,4.50,7.50,10.40
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 10.00,1.35,4.35,7.50,10.50 | AMR ఎఎంఆర్ - మౌలాలి 10.00,11.00,1.00,2.00,4.00 5.00,7.00,8.00,7.00,11.00 | ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 11.00,1.40,2.00,8.10,11.15 | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.30,2.15,4.30,8.15,10.30 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.20,4.45,7.30,10.40
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 11.00 1.40,1.55,4.50,7.40,11.15 | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15, 8.00,10.45,11.00PM | ASIAN షా కాంప్లెక్స్ - చింతల్ 11.30,2.45,6.30,9.45
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 10.50,1.35,5.05,8.00,10.10 | JP జెపి ఎ/సి - చందానగర్ 10.35,1.35,4.35,7.45,10.25
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.55,4.50,7.45,10.10
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00 | శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి- అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00 | సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
ఏషియన్ లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.30,2.50,6.30,9.40 | అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.15,9.45 | విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట్ 11.15,2.30,6.00,9.00 | ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.15 | SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00 | ముక్తా 35 ఎ/సి - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15 | స్వప్న 70 ఎ/సి- కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
లక్ష్మీకళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.00,2.00,6.00,9.00

వరంగల్ జిల్లా: వెంకట్రామ ఎ/సి - వరంగల్; జెమిని ఎ/సి - వరంగల్; యస్2 ఎ/సి - వరంగల్; అశోక ఎ/సి - హన్మకొండ; శ్రీదేవి ఎ/సి - హన్మకొండ; ముకుంద్ - మహబూబాబాద్; SVC కృష్ణకళామందిర్ - జనగాం; శాంభవి ఎ/సి - కాజీపేట్; ఆనంద్ ఎ/సి - భూపాలపల్లి; ఎంఆర్ఆర్ అశ్వని కం.మ - తొర్రూర్
ఖమ్మం జిల్లా: వినోద 70 ఎ/సి - ఖమ్మం; SVC పూర్ణ - కొత్తగూడెం; బాలాజీ 70 ఎ/సి - సత్తుపల్లి; తోరసినిమా ఎ/సి - పాల్వంచ; సీతారామ ఎ/సి - మణుగూరు; సీతారామ 70 ఎ/సి - ఇల్లందు; శాంతి 70 ఎ/సి - మధిర; రుచిర 70 ఎ/సి - కారేపల్లి; జగదాంబ - వెంకటాపురం
కరీంనగర్ జిల్లా: సాయికృష్ణ ఎ/సి - కరీంనగర్; SVC ప్రతిమా - కరీంనగర్; ముక్త శ్రీనివాస - కరీంనగర్; రాజేష్ ఎ/సి - గోదావరిఖని; దుర్గకళామందిర్ - జగిత్యాల; విమల్ ఎ/సి - సిరిసిల్ల; శ్రీనివాస ఎ/సి - పెద్దపల్లి; లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి; నటరాజ్ - హుజూరాబాద్; అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట; విజిఎం మూవీ మ్యాక్స్ - హుస్నాబాద్; శ్రీరామ ఎ/సి - సుల్తానాబాద్; శ్రీనివాస ఎ/సి - మంథని; సారథికళామందిర్ - కమలాపూర్
నిజామాబాద్ జిల్లా: SVC దేవి - నిజామాబాద్; గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్; పివిఆర్ వేణు ఎ/సి - నిజామాబాద్; విజయ ఎ/సి - నిజామాబాద్; పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్; వి.శాంతి ఎ/సి - కామారెడ్డి; కృష్ణసినిమా ఎ/సి - నందిపేట్; రామకృష్ణ ఎ/సి - ఎల్లారెడ్డిపేట్
మహబూబ్‌నగర్ జిల్లా: ఎవిడి ఎ/సి - మహబూబ్‌నగర్; వెంకటేశ్వర ఎ/సి - మహబూబ్‌నగర్; SVC రామకృష్ణ - షాద్‌నగర్; శ్రీరామ ఎ/సి - వనపర్తి; SVC మల్టీప్లెక్స్ ఎ/సి - గద్వాల్; మహేశ్వరి - నారాయణపేట్; దేవి 70 ఎంఎం ఎ/సి - జడ్చర్ల; సత్యలక్ష్మి ఎ/సి - అచ్చంపేట్; శ్రీరమణ ఎ/సి - నాగర్‌కర్నూల్; శ్రీదేవి ఎ/సి - కొత్తకోట; నేషనల్ 70 ఎ/సి - కల్వకుర్తి; శ్రీమాదవ్ 70 ఎ/సి - ఐజ; SVC వెంకటేశ్వర - ఆమన్‌గల్; వెంకట్రామ ఎ/సి - మక్తల్
నల్గొండ జిల్లా: ఏషియన్ తిరుమల - నల్గొండ; రాఘవ ఎ/సి - మిర్యాలగూడ; విక్రోస్ 70 ఎ/సి - మిర్యాలగూడ; నవ్య 70 ఎ/సి - సూర్యాపేట్; తిరుమల ఎ/సి - సూర్యాపేట్; ఏషియన్ శ్రీనివాస - కోదాడ; విష్ణురామ్ సినిమాస్ - కోదాడ; రామకృష్ణ ఎ/సి - నకిరేకల్; వసుంధర ఎ/సి - భువనగిరి; అంజిరెడ్డి ఎ/సి - చౌటుప్పల్; వెంకటేశ్వర ఎ/సి - తిరుమలగిరి
ఆదిలాబాద్ జిల్లా: పద్మావతి పిక్చర్ ప్యాలెస్ - దామరచర్ల; మహేశ్వరి ఎ/సి - ఆదిలాబాద్; SVC జెమిని - మంచిర్యాల; తిరుమల ఎ/సి - నిర్మల్; బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
మెదక్ జిల్లా: సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్; వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట్; నటరాజ్ ఎ/సి - సంగారెడ్డి; జ్యోతి ఎ/సి - సదాశివపేట్; ఏషియన్‌మోహన్ - జహీరాబాద్; సంతోష్ ఎ/సి - గజ్వేల్; శ్రీనివాస ఎ/సి - నర్సాపూర్
రంగారెడ్డి జిల్లా: సినీమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్; SVC శ్రీతిరుమల - తాండూర్; శారద 70 ఎ/సి - పరిగి; మణికంఠ ఎ/సి - చేవెళ్ల
రాయచూర్: పూర్ణిమ ఎ/సి - రాయచూర్; మిరజ్ ఎ/సి - రాయచూర్; కనకదుర్గ ఎ/సి - గంగావతి; సంగంటాకీస్ - సింధనూర్